# మా కుగాదులు లేవు...

— పి. సరళాదేవి

సుశీలా టీచరును చూస్తూనే గజగజలాడాడు మారయ్య. ఆవిడ లోపలికి వచ్చి హాజరు తీసుకుంది. పెన్ను మూత పెడుతూ క్లాసంతా కలయ జూసింది.

"నిన్న కాంపోజిషన్ వ్రాయని వాళ్లు చేతులెత్తండి" అంది. మారయ్య కూడా ఎత్తాడు.

"ఇవాళేనా వ్రాసి తెచ్చారా?" మిగతా కుర్రాళ్ళ 'ఓం' కారంలో మారయ్య గొంతు వినిపించలేదు.

"మీ పుస్తకాలన్నీ ఇలా ఇవ్వండి." అందరూ ఇచ్చేశారు. మారయ్య పుస్తకం పట్టుకుని ముందుకూ వెనక్కూ వూగులాడుతున్నాడు.

"ఏరా! ఇవ్వాళా రాయలేదా?" మారయ్య బెదురు చూపులు చూస్తూ, గుక్కిళ్ళు మింగుతూ పుస్తకం అందించాడు. పుస్తకం తెరవబోయిన టీచర్ క్లాసులో గోలతో తలెత్తి చూసింది. మారయ్య మొహం తిరిగి పడిపోయాడు. వాడి పరిచర్యతో క్లాసు పూర్తయింది.

రాత్రి భోజనంచేసి దిద్దడానికి కాంపోజిషన్ పుస్తకాలు ముందు వేసుకుని కూర్చుంది సుశీలా టీచర్.

"రేపు స్కూల్లో దిద్దవచ్చుగాని .... రావోయ్" అన్నాడు భర్త.

"లేదండి సెకండ్ పీరియడ్ క్లాసు. అంత శ్రద్ధగా వాళ్ళ చేత వ్రాయించి నేను దిద్దడంలో అశ్రద్ధచేస్తే, వచ్చేసారి వాళ్లూ అశ్రద్ధ చేస్తారు. ప్లీజ్ వొక్క గంటలో దిద్దేసి వచ్చేస్తాను" అంటూ వొక్కొక్కటే రెడ్ పెన్సిల్‌తో దిద్దుతోంది.

అలా దిద్దుతూండగానే మారయ్య జ్ఞాపకం వచ్చాడు. వాడెందుకు అలాపడిపోయాడు? తను ఆ స్కూల్లో చేరి నెలరోజులే అయింది అప్పటినుండీ చూస్తోంది. వాడెప్పుడూ వుత్సాహంగా వుండడు. ఏదో బరువు మోస్తోన్నట్టు దిగులుగా వుంటాడు. అపర జ్ఞానిలా చూపులు దూరంగా నిలుపుతాడు. ముందురోజు క్లాసులో కాంపోజిషన్ వ్రాయవలసిన విషయం చెప్పింది.

"మీ పుట్టిన రోజు పండుగను గురించి మీ స్నేహితునికి లేఖ వ్రాయుట" ఇది ఎలా ప్రారంభించాలో ఏమేమి వ్రాయాలో అన్నీ చెప్పింది. అందరూ ఏదో వ్రాయడానికి ప్రయత్నిస్తూంటే వీడు పుస్తకమయినా తెరవకుండా బిక్కచచ్చి నట్టు కూర్చున్నాడు తను

చూసీ చూడనట్లుగా చూస్తోంది. వాడి నిర్లక్ష్యం చూస్తోన్న కొద్దీ ఒళ్ళు మండింది. గంట కొట్టేసరికి రాసిన వాళ్ళు తెచ్చి ఇచ్చేశారు అంత వరకూ వాడి వాలకాన్ని గమనిస్తున్న తను చర చర వాడి ముందుకు వెళ్ళి,

"ఏరా? నే చెప్పింది వినిపించలేదా. చెవుడా. పోయే కాలమా? ముద్ద పప్పులా కూర్చున్నావు. ఇంటి దగ్గర వ్రాసి రేపు తీసుకు రాక పోయేవో వాళ్ళు చీరేస్తాను, జాగ్రత్త!" అంటూ వెళ్ళి పోయింది. ఆ సాయంత్రం స్కూలు వదిలాక తన కెదురుపడిన వాడు లేడిలా బెదురుతూ పారిపోయాడు. ఇవాళ పుస్తకం ఇస్తూనే కళ్ళు తిరిగి పడిపోయాడు.

"ప్రసాద్రావు పొత్తిగా అర్భకుడు. వాడ్ని కొంచెం గట్టివాడ్ని చేయాలి." అనుకుంటూ తే మారయ్య పుస్తకం టీచర్ చేతి కొచ్చింది. తెరిచిన సుశీలా టీచర్‌కు బుర్ర తిరిగి పోయింది. అది కాంపోజిషనా?....

సుశీలా టీచర్ గారికి,

మీరు నిన్న కాంపోజిషన్ వ్రాయమని ఇచ్చిన విషయం "నీ పుట్టిన రోజు పండుగను వర్ణించి నీ స్నేహితునికి లేఖ వ్రాయుట" ఇది మీకు చాలా సులభమైనదిగా తోచి వుంటుందను కుంటాను. గాని నాకు.... నాకు.... వ్రాయడానికి స్నేహితులు లేరు వున్న స్నేహితులకు చదవటం రాదు అథవా వ్రాత బలుక్కుని చదివినా 'పుట్టినరోజు పండుగ' ఏమిటో దానికంత ప్రాముఖ్యతేమిటో చస్తే అర్థంకాదు. అందుకే టీచర్, అర్థంకాని స్నేహితులకు బదులు, అర్థం చేసుకో గలిగిన టీచర్ కే వ్రాస్తున్నాను. గాని ఏమని వ్రాయాలి టీచర్? నా పుట్టిన రోజు పండుగ ఎలా జరిగిందని వ్రాయాలి టీచర్?

మా అమ్మ పేరు సూరమ్మ. నాలుగిళ్ళలో పాచిపని చేసుకుని వాళ్ళిచ్చిన ... ళ్ళతో కడుపునింపుకుని అడుగున పడేసిన చద్దన్నం, చారూ మాకు తెచ్చి పెడుతుంది. మా అమ్మ ఇళ్ళల్లో పని చేస్తూనే ఆయా కాలాల్లో నాట్లకెళ్తుంది. కోతలకెళ్తుంది అవి లేనప్పుడు కూరగాయలు మారు బేరానికి తెచ్చి వీధుల్లో తిరిగి అమ్ముతుంది హోటళ్ళలో పిండిరుబ్బుతుంది. ఈ పనులన్నింటిలో సహాయం చెయ్యమని పిలుస్తుంది అమ్మ. అక్క వినిపించుకోదు. సాయంత్రం అయ్యేసరికి ముస్తాబై ఎటో వెళ్తుంది ఏ అర్ధరాత్రో ఇల్లు చేరుతుంది. అంత కష్టపడి అమ్మ సంపాదించిన దానికన్నా ఏమీ సంపాదించకుండా మా అక్కే ఎక్కువ సంపాదిస్తుంది. ఇందులో కిటుకేమిటో మీకు తెలుసునా టీచర్!

పగలంతా రిక్షాబండి తోలి రాత్రయ్యేసరికి వచ్చిన దాంతో చుక్కేసుకు వస్తాడు మా నాన్న. మా అక్క. మా నాన్న ఎదురు పడ్డారంటే ఇల్లు నరకమైపోతుంది అక్కను చావగొట్టేస్తాడు నాన్న. "కడుపునిండా తిండి, ఒంటినిండా గుడ్డ ఇవ్వలేని మగాడివి నన్నెందుకు కన్నావ్" అంటుంది. "నువ్వా పెట్టా పెట్టవు నన్ను సంపాదించుకోనీవు" అంటూ తిరగబడుతుంది అక్క. ఇదంతా చూస్తూ అమ్మ గొల్లుమంటుంది

నిర్బంధ ప్రాథమిక విద్య అమలులో వుంది. అడుగు తరగతి వాళ్ళకి ఎన్నో రకాల సదుపాయాలు, హాస్టల్ సౌకర్యాలు వున్నాయి. అటువంటి హాస్టలునుండే అక్క పారిపో యొచ్చిందంట. అందులో చేర్చాకే అక్క బతుకు బండలయిందంటూ ఏడుస్తుంది అమ్మ.

నాకింకా ముగ్గురు చెల్లెళ్ళు వున్నారు టీచర్. నేను మగపిల్లవాడినని అమ్మకు ప్రేమ, అర్భకుడనని మా నాన్నకు చులకన. ఆడం వెధవనని అక్కకు హేళన. అమ్మ ప్రేమే నన్నీ బడిలో చేర్చింది తను పనిచేసే

# "ప్రగతి" సంక్రాంతి ప్రత్యేక సంచిక

**వెల: రూపాయి**

ప్రత్యేక శీర్షికలతో 'ప్రగతి' సంక్రాంతి సంచిక ఎక్కువ పేజీలతో వెలువడుతున్నది. పాఠకులు, ఏజెంట్లు గమనించ ప్రార్థన.

మేనేజర్,
'ప్రగతి' వారపత్రిక.


మాష్టారుగారి కాళ్ళమీద నన్ను పడేసింది - 'బాబూ తవరిదయ' అంది. చదువులో నా చురుకుదనం చూసి ఆ మాస్టారు ఈ బళ్ళో చేర్చారు. ఆమాస్టారే గోపాలరావు మాస్టారు టీచర్! ఆయనే నాకు పాత పుస్తకాలూ పెన్సిళ్లూ రబ్బరూ అవీ ఇస్తూంటారు. వాళ్ళనీ వీళ్ళనీ అడిగి మాఅమ్మ చొక్కాలూ చెడ్డీలూ తెస్తుంది. పుట్టిబుద్ధెరిగి కొత్త గుడ్డ అనేది ఎరుగను. అయినా ఒంటి నిండా దొరుకుతున్నాయని అమ్మ సంబరపడుతుంది.

ఇంక పుట్టిన రోజుకంటూ కొత్తబట్ట లెక్కడివి టీచర్! అసలు నా పుట్టినరోజు ఏదో నాకు తెలీదు. మా అమ్మకు తెలీదు. నిన్న ఇంటికెళ్ళి — "అమ్మా! నేనెప్పుడు పుట్టానే" అని అడిగాను. "కొత్తమావాస్య వెళ్ళిన నాలుగు రోజులకు" పుట్టావని ఒక మారంది. 'కాదు కాదు సంకురాత్రి ముందు పుట్టావంది.' కాసేపటికీ "అది కాదు పోలే రమ్మ జాతర మర్నాడు పుట్టావంది". ఇంకా సేపటికి—"నాకేటి గుర్తురా నాయనా. ఎనమండుగుర్ని కన్నాను. ఐదుగురు మిగిలారు. ముగ్గురు బిడ్డలు, అత్తమామలు పోయారు. మీ నాన్న నాలుగు సార్లు లారీకింద పడి ప్రాణాలుపోయే ఘటాలొచ్చినాయి. ఏదెప్పుడు జరిగిందో నాకు గుర్తులేదురా. జరిగిందానికి ఏడుస్తూ కుంగిపోవడమే గాని ఎనక్కు తిరిగి చూసుకునే నిలకడ లేదురా తండ్రీ!" అంటూ ఏడ్చింది అమ్మ. ఇంక నా పుట్టిన తేదీ ఏదని వ్రాసేది టీచర్!

మూడవ తరగతి సైన్సు పుస్తకంలో 'పరిసరముల శుభ్రత. వ్యక్తిగత పరిశుభ్రత' పాఠాలు చదువుతున్నప్పుడు నా మనసు వెర్రిగా ఏడ్చేది. గాంధీజయంతి నాడు మా వాడలకు ఎవరెవరో వచ్చేవారు. మేము ఇళ్ళు శుభ్రంగావుంచుకోవాలని, రోజూ స్నానంచేసి బట్టలుతుక్కుని వేసుకోవాలనీ, ఇంటి చుట్టూ చెత్తపోసుకో కూడదనీ, ఉపన్యాసాలిచ్చి వెళ్ళేవారు. మేము చాల అజ్ఞానులమనీ, మూర్ఖులమనీ, శుచీ, శుభ్రతా తెలియనివారని అభిప్రాయం గాని నిజమేమిటో చెప్పనా టీచర్ మా కున్నది ఒకే ఒక్కటి. అదే దరిద్రం

మా వాడలో తెల్లవారుతూనే ఎవరి పనుల్లోకి వాళ్ళు వెళ్ళిపోవాలి. ఏ మాత్రం

ఆలస్యమయినా ఏదో కొరత పడుతుంది ఉదాహరణకు మా అమ్మనే చూడండి టీచర్ లేస్తూనే పాచి పనికి వెళ్ళిపోతుంది. అది పూర్తిచేసి బజారెళ్ళి కూరలు తెచ్చి తట్టలేసుకుంటుంది. అవి అమ్ముకు వచ్చేసరికి పొద్దు నెత్తి మీదుంటుంది. రాత్రి మిగిలిన కూడూ, తను తెచ్చిన పచ్చడీ మెతుకులూ అందరికీ తలో ముద్దా సర్ది చిన్న కునుకు తీస్తుంది. లేస్తూనే అంట్ల పనికిపోయి, అక్కడ నుండి హోటళ్ళలో పని చూసుకుని. పొయ్యిలోకి పుల్లలేరుకుని తెచ్చి పొయ్యి రాజేసేసరికి చీకటి పడుతుంది ఇందులో ఏది మానేసినా ఒక ముద్ద తగ్గిపోతుంది. కుండల్లో నీళ్లు నింపి, చెత్త లూడ్చి, కుండలు కడిగి నా చెల్లెళ్లు పనివాళ్ల చేస్తుంటారు.

ఇన్ని పనుల్లో మీకు మల్లె ఇళ్లు అలుక్కోవడం బట్టలుతుక్కోవడం, స్నానాలు చేయడం మాకు సాధ్యమా టీచర్. బట్టలుతుక్కోడానికి సబ్బు కావాలి అది కొనుక్కోటానికి డబ్బు కావాలి. ఆ డబ్బుకోసం మళ్ళీ కూలికి పోవాలి. తిండికిపోగా సబ్బుకి డబ్బు మిగిలితే స్వంత పనికి టైము దొరకాలి. అదికూడా దొరికిననాడు వోపిక మిగలాలి. రోగం రొష్టు లేకుండా చాకిరీ చేస్తే కడుపు నిండా తిండి సంపాదించడానికి రోజు చాలడం లేదే మిగిలినవి ఎప్పుడాలోచించాలి టీచర్ నేను మధ్యాహ్నం బడి వదిలాక గోచి కట్టుకుని చెరువులో బట్టలుతుక్కుంటాను. అవి ఆరేక వేసుకుని బడికి వస్తాను. ఇవి బాగా పీలికలయి పోయిన తరువాత ఇంకెవరినో అడిగి ఇంకో చొక్కా పట్టుకు వస్తుంది అమ్మ.

నేను చదవడం మా నాన్నకి ఇష్టంలేదు "బస్టాండులో పెట్టెలు మోస్తే రోజుకి మూడు రూపాయలు దొరుకుతాయంటాడు.

నేను పుట్టినరోజు నాకు తెలియదు. కొత్త బట్టలు లేవు, పిండి వంటలు కలలోకి కూడా రావు ఇటువంటి పరిస్థితులలో నా పుట్టిన రోజు పండుగ ఎలా జరిగిందని వ్రాయాలి టీచర్? మీవి కడుపు నిండిన బ్రతుకులు. అందుకనే మీరు పుట్టిన రోజులూ, పెళ్ళి రోజులూ, చావు రోజులూ అన్ని చేసుకుంటారు. ఇంతమంది కడుపు నిండిన బ్రతుకుల మధ్య నేనొక్కడిని; నాకెందుకు ఈ చదువు? అనిపిస్తుంది. ఈ చదువు మా అక్క జీవితాన్ని బాగుచేయగలదా? మా అమ్మ కష్టాన్ని మరిపించగలదా? మా నాన్నకు తాగుడు సుఖాన్ని ఇవ్వగలదా? నా చెల్లెళ్ళకు కడుపునిండా తిండి పెట్టగలదా? చెప్పండి టీచర్!"

సుశీలా టీచర్ దిగ్భ్రాంతితో కూచుండిపోయింది. మారయ్య ప్రశ్నలు ఆవిడ బుర్రలో తిరగసాగాయి.

ఎంతో కష్టపడి మా అమ్మ సంపాదించిన దానికన్నా ఏమీ కష్టపడకుండా మా అక్క ఎక్కువ సంపాదిస్తుంది. ఇందులో కిటుకేమిటో మీకు తెలుసునా టీచర్?

మేము చాల అజ్ఞానులమనీ, మూర్ఖులమనీ వారి అభిప్రాయం గాని మాకున్నది ఒకే ఒక్కటి - అదే దరిద్రం.

ఎందుకు టీచర్ నాకీ చదువు? ఈ చదువు మా అక్క జీవితాన్ని బాగుచేయగలదా? మా అమ్మ కష్టాన్ని మరిపించ గలదా? మా నాన్నకు తాగుడు సుఖానివ్వ గలదా? నా చెల్లెళ్ళకు కడుపునిండా తిండి పెట్టగలదా? మరెందుకు టీచర్ నాకీ చదువు. ఈ మాటలే ఆమె హృదయంలో మార్మోగాయి.

ఇంత పసివాడికి జీవితంపట్ల ఈ నిస్పృహా నిరుత్సాహం, వేదన,

సుశీల టీచర్ మనసు విలవిలలాడింది. తను ఇచ్చిన విషయం ఎంత అవసరమైనదో తెలియగానే తన అజ్ఞానం తెలిసి వచ్చింది. సుశీల టీచరికు.

★